క్లుప్తంగా

ప్రతి ఒక్కరూ దైవచింతన అలవరచుకోవాలి



పరదేశమ్మ తల్లిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు, సుకుమారవర్మ

మునగపాక : ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవరుచుకోవాలని ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు కోరారు. మునగపాకలో మంగళవారం రాత్రి పరదేశమ్మ తల్లిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో భక్తి భావాలను పెంపొందించాలన్నారు. ఆయన వెంట డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

అభయాంజనేయ ఆలయానికి రూ.10వేల విరాళం



అభయాంజనేయస్వామికి వెండి కిరీటం నిమిత్తం రూ.10 వేలు అందజేస్తున్న భక్తురాలు

మునగపాక: మునగపాకలోని సంతబయిల అభయాంజనేయ స్వామివారికి వెండి కిరీటం తొడుగు తయారీకి సంబంధించి అనకాపల్లి భవాని మంగళవారం రూ.10వేల మేర విరాళం అందజేశారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా దాతలు ముందుకొచ్చి సహకరించాలని కమిటీ సభ్యులు కోరుతున్నారు. కార్యక్రమంలో కాండ్రేగుల మణికంఠ, ఆడారి గోవింద, మళ్ల కాశీ, చంద్ర, రామ్‌సాయి పాల్గొన్నారు.

హెచ్ఐవీపై అవగాహన అవసరం



సమావేశంలో మాట్లాడుతున్న నరసింగరావు

పాయకరావుపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో మంగవరం పీహెచ్‌సీలో ఆశా డే మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ జీసీహెచ్ నరసింగరావు మాట్లాడుతూ హెచ్ఐవీ ఏవిధంగా వ్యాపిస్తుంది, ఏవిధంగా వ్యాపించదు, ఒకవేళ హెచ్ఐవీ వస్తే, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలను వివరించడంతో పాటు హెచ్ఐవీ రోగుల పట్ల సంఘంలో ఎటువంటి వివక్ష చూపకుండా ఉండాలని, హెచ్ఐవీ రోగులకు ప్రభుత్వం కల్పించే సదుపాయాలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ స్వరాజ్యం, ఎం.ఎల్.హెచ్.ఎస్ శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

ఘనంగా పరదేశమ్మ తల్లి పండగ



పరదేశమ్మతల్లిని దర్శించుకుంటున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ దంపతులు

మునగపాక : మండల కేంద్రంలో మంగళవారం పరదేశమ్మ తల్లి పండగ ఘనంగా జరిగింది. ఉదయం నుంచి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. కాగా పండగను సర్పంచ్ దిమ్మల అప్పారావు తెల్లవారు ప్రారంభించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ చైర్మన్ వేగి కృష్ణ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. భక్తులకు ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు గాను మజ్జిగ పంపిణీ చేపట్టారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్,ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, ఎంపీటీసీలు సూరిశెట్టి రాము, బోడకుర్తి గణేష్ అమ్మవారిని దర్శించుకున్నారు.

మాకెందుకీ వేదన... పండుటాకుల ఆక్రందన



పాయకరావుపేట నియోజకవర్గంలో పింఛనుదారులు	
మొత్తం పింఛన్లు : 47,881	
మండలం	
కోటవురట్ల	9686
నక్కపల్లి	12,480
పాయకరావుపేట	13,275
ఎస్‌రాయవరం	12,440

పేదలకు ఇళ్ల స్థలాలిస్తుంటే...కోర్టు కెళ్లి మరీ అడ్డుకున్నారు...పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం పెడుతుంటే అడ్డుకోవాలని చూశారు....జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని చంద్రబాబు కూటమి ఐదేళ్లుగా ప్రతి సంక్షేమ పథకాన్ని అడ్డుకుంటూ పేదలపై కక్ష తీర్చుకుంటున్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ప్రజలకు సేవలందించిన వలంటీర్లపై దారుణమైన ఫిర్యాదులు చేశారు. ఇపుడు తాజాగా ఎన్నికల సందర్భంగా కోడ్‌ను అడ్డం పెట్టుకుని వలంటీర్లను అవ్వాతాతలకు పింఛన్లు ఇవ్వకుండా అడ్డుకున్నారు. ఈ ఐదేళ్లలో నీడపట్టున ఉన్న వృద్ధులు మళ్లీ ఎండల్లో పడి ప్రభుత్వ కార్యాలయాలకు పింఛను కోసం వెళ్లాల్సిన దుస్థితి కలిగింది. దీంతో ప్రజలు చంద్రబాబు తీరుపై మండిపడుతున్నారు. ప్రజలకు వలంటీర్ల ద్వారా మెరుగైన సేవలందిస్తుంటే చంద్రబాబు మాలాంటి వృద్ధులను ఇబ్బందులకు గురి చేసేలా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రభుత్వ పథకం కావాలంటే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, నేడు ఇంటి వద్దకే వలంటీర్ వచ్చి అర్హత ప్రకారం పథకాలకు దగ్గరుండీ దరఖాస్తులు చేస్తున్నారని, అటువంటి వలంటీర్ వ్యవస్థపై చంద్రబాబు కుతంత్రాలు చేయడం సరికాదని చెబుతున్నారు.

వాలంటీర్లను ఆపించి ముసలోళ్లను కష్ట బెడతారా...



మా ఇంటి దగ్గర బాబు అప్పలకొండ వాలంటీర్ ప్రతి నెలా ఒకటవ తేదిన చీకటి ఉండగానే నిద్రలేపి వేలిముద్ర వేయించుకుని పింఛన్ ఇచ్చేవాడు. ఈ నెల రెండో తేది వచ్చినా పింఛన్ నగదు ఇవ్వలేదు...ఎప్పుడు ఇస్తారో.. ఎవరు ఇస్తారో తెలియదు..నేను కదల్లేను...సచివాలయ కేంద్రం మా ఇంటికి కిలోమీటరు దూరంలో ఉంది. నేను వెళ్లి అడగలేను.. మా వాలంటీర్ బాబుని అడిగితే వారిని పింఛన్ ఇవ్వొద్దని చంద్రబాబు కేసు వేయించాడట...ఎన్నికలు ఉంటే వారు చూసుకుని ఓట్లు అడుక్కోవాలి..కదల్లేని మాలాంటి ముసలోళ్లనా ఇబ్బందులు పెట్టడం.. మేము ఎలా బతకాలి.. జగన్‌బాబు రూ.3 వేలు పింఛన్ ఇస్తూ మాలాంటి వారిని ఆదుకుని, మంచి చేస్తే..చంద్రబాబు ఓర్వలేకపోతున్నాడా..మాలాంటి రోజులు ఆ బాబుకి రావా...

– యలమంచిలి బుల్లమ్మ, లక్ష్మీపతిరాజుపేట (ఎస్.రాయవరం)

ఇంటి వద్దనే పంపిణీ చేయాలి



జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిన వలంటీర్‌లను బాధ్యతల నుంచి తప్పించేందుకు చంద్రబాబు ఆందోళన చేయడం తగదు. జగన్ ప్రజలకు వలంటీర్‌ల ద్వారా మెరుగైన సేవలందిస్తుంటే చంద్రబాబు మాలాంటి వృద్ధులను ఇబ్బందులకు గురి చేసేలా వ్యవహరిస్తున్నారు. గతంలో ప్రభుత్వ పథకం కావాలంటే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. నేడు ఇంటి వద్దకే వలంటీర్ వచ్చి అర్హత ప్రకారం పథకాలకు దగ్గరుండీ దరఖాస్తులు చేస్తున్నారు. అటువంటి వలంటీర్ వ్యవస్థపై చంద్రబాబు కుతంత్రాలు చేయడం సరికాదు. పింఛన్ల పంపిణీ వలంటీర్ల ద్వారా గతంలో జరిగినట్లు నేడు కొనసాగించేలా చూడాలి.

– శరగడం రామారావు,తిమ్మరాజుపేట(మునగపాక)

వలంటీర్లను అడ్డుకోవడం తగదు



ప్రతి నెలా వలంటీర్ ఒకటో తేదీన కోడి కూయక ముందే ఇంటికి వచ్చి పింఛన్ ఇచ్చేవారు. ఈ నెల పింఛన్ వలంటీర్ల ద్వారా ఇవ్వకుండా ఆపేశారని తెలిసింది. మేము సచివాలయానికి వెళ్లి పింఛన్ తీసుకోవాలని చెబుతున్నారు. తోటాడ సచివాలయానికి వెళ్లాలంటే రానూ పోనూ 6 కిలోమీటర్ల మేర ప్రయాణం చేయాలి. ఆటోను ఆశ్రయించాలి. దీనికి తోడు ఎండలు తీవ్రంగా ఉన్నాయి. వలంటీర్లను పింఛన్ ఇవ్వకుండా చేయడం సరికాదు. గతంలో వలే ఇంటికి వచ్చి పింఛన్ ఇచ్చేలా చూడాలి. లేకుంటే ప్రజలకు ఇబ్బందులు తప్పవు.

– కాండ్రేగుల లక్ష్మి, మూలపేట (మునగపాక)

మా ఉసురు తగలదా...



మా గ్రామంలో ఒకటో తేది వచ్చే పలువురు వాలంటీర్లు సందడిగా పింఛన్ పంచేవోళ్లు. పింఛన్ నగదు ప్రభుత్వం వారు ఇచ్చినా మా స్వంత మనుషులా వాలంటీర్లు పింఛన్ తీసుకొచ్చి అందజేసేవోరు. దీంతో మాకు ఎక్కడకీ వెళ్లకుండానే ఇంటి వద్దనే పింఛను అందేది. ఈ నెల చంద్రబాబు పుణ్యమా అని పడిగాపులు కాసేలా చేశారు..ఒకటవ తేది, రెండవ తేది, వీధి రోడ్డు వెంబడి పింఛన్ నగదు ఎవరు తెస్తారా అని చూస్తున్నాం. అసలు తెస్తారా , తేరా అన్న విషయం ఎవరూ చెప్పలేదు. మేము పెదఉప్పలం శివారు పిట్లపాలెంలో ఉంటున్నాం. సచివాలయం మావూరికి 4 కిలోమీటర్లు దూరంలో ఉంది. ఈ అయిదేళ్లు ఇంటికి పింఛను పంపించి జగన్‌బాబు మా సమస్యలు తీర్చాడు. ఇప్పుడు మరళా చంద్రబాబు చెబితే వాలంటీర్లను ఆపడం మంచిది కాదు. మా ఉసురు చంద్రబాబుకి తగులుతాయి. వృద్ధాప్యంలో అంత దూరం వెళ్లి పింఛన్ ఎలా తీసుకోవాలి. మా గ్రామానికి పింఛన్ పంపించేలా చూడాలి

– శ్రీమంతుల బుల్లమ్మ, పిట్లపాలెం (ఎస్.రాయవరం)

చంద్రబాబుకు పేదలంటే కడుపు మంట

- సంక్షేమం కావాలంటే మళ్లీ జగనే రావాలి
- ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు
- కొడవటిపూడిలో విస్తృతంగా ప్రచారం



కొడవటిపూడిలో ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు



చిరు వ్యాపారిని ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి జోగులు

కోటవురట్ల : ప్రతిపక్ష నేత చంద్రబాబుకు పేదలంటే కడుపుమంట అని వారికి మంచి జరిగితే తట్టుకోలేడని వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. మండలంలో కొడవటిపూడి గ్రామంలో మంగళవారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. వృద్ధులు పింఛను రాకపోవడంతో వారి ఆవేదనను ఆయనకు చెప్పుకున్నారు. జగన్‌బాబు ఐదేళ్లు మా ఇంటికే పింఛను డబ్బులు పంపించి మా బాగోగులు చూసుకున్నారని, కన్నుకుట్టిన చంద్రబాబు పింఛన్లకు అడ్డుపడ్డాడని, ఇదేం బుద్ధంటూ శాపనార్థాలు పెట్టారు. మాలాంటోళ్లను వేదనకు గురిచేసిన చంద్రబాబు ఏం బాగుపడతాడంటూ మండిపడ్డారు. అమ్మా ఇంకో రెండు నెలలే ఓపిక పట్టండి..మళ్లీ సీఎంగా జగనే వస్తారు.. అపుడు మళ్లీ ఇంటికే పింఛను డబ్బులు వస్తాయని భరోసా ఇచ్చారు. అందుకు మీరంతా ఆయనకు అండగా ఉండాలని వచ్చే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. కోదండరాంపురం, లింగాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కొడవటిపూడి వారపు సంతలో చిరు వ్యాపారులు, రైతులను కలుసుకుని ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మీ ఊళ్లో గ్రామ సచివాలయం, ఆర్బీకే, వెల్‌నెస్ సెంటర్ భవనాలు ముచ్చట గొలుపుతున్నాయని, అన్ని వర్గాల ప్రజలకు సమస్త సేవలను సీఎం జగన్ అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. వలంటీరు వ్యవస్థ దేశానికే ఆదర్శం కాగా కడుపు మంటతో చంద్రబాబు కుతంత్రాలు పన్నుతున్నాడని విమర్శించారు. వలంటీర్లు విధుల్లో ఉండకూడదనే దురాలోచనతో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి ఈ రోజును అవ్వాతాతలు, వికలాంగులకు పింఛను అందకుండా చేశారని విమర్శించారు. జగన్ పాలనలో విద్య, వైద్యం ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. రైతులకు విత్తనాలు నుంచి పండించిన పంటను కొనుగోలు చేసేంత వరకు ఆదుకుంటున్నారన్నారు. శాంతిభద్రతలకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం వల్ల రాష్ట్రంలో ఐదేళ్లలో ఎక్కడా అల్లర్లు లేవన్నారు. ఎంఎస్ఎంఈ చైర్మన్ డి.వి.సూర్యనారాయణరాజు మాట్లాడుతూ ఈ సంక్షేమం కొనసాగాలంటే రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేయాలన్నారు. మళ్లీ జగన్ సీఎం అయితేనే పేదలకు మంచి జరుగుతుందన్నారు. పొరపాటున చంద్రబాబుకు ఓటేస్తే సంక్షేమ పథకాలన్నీ ఆపేస్తాడన్నారు. రాజన్న బిడ్డగా జగన్ ప్రజలకు మరింత మేలు చేస్తారని, ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించి వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్.ఎస్.సీతారామరాజు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి యల్లపు కుమారరాజా, పార్టీ నాయకులు ఆర్.ఎస్.నారాయణమూర్తిరాజు, సర్పంచులు కోసూరు అప్పారావు, పైల శివరామ్, కొరుప్రోలు శివకుమార్, బి.అనిల్‌కుమార్, ఎంపీటీసీ పెట్ల రాంబాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు వెంకటలక్ష్మి, మాజీ సర్పంచ్ బాలేపల్లి సత్యనారాయణ, పార్టీ నాయకులు ఈశ్వరరావు, త్రినాథ్, పైల నాని, గొల్లు చిట్టిబాబు, కొరుప్రోలు రమణ, రుత్తల గోవిందు, బూత్ కమిటీ మండల కన్వీనర్ ఎస్.వి.రమణమూర్తి, సోషల్ మీడియా కన్వీనర్ గోపాలకృష్ణ, ఐటీ విభాగం కన్వీనర్ చామంతుల శ్రీనివాసు పాల్గొన్నారు.

సీతారామ కల్యాణ పోస్టర్ ఆవిష్కరణ

అనకాపల్లి: స్థానిక మెయిన్‌రోడ్ శ్రీసీతారామాలయంలో సీతారామ కల్యాణ మహోత్సవ గోడపత్రికను ఉత్సవ కమిటీ సభ్యులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ నెల 15న సీతారామస్వామి పెళ్లిరాట మహోత్సవం, 17న కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

బాబు, పవన్‌లకు జనం బుద్ధి చెబుతారు

- చంద్రబాబుకి ఇవే చివరి ఎన్నికలు
- వలంటీర్లపై ఫిర్యాదు చేయడం దారుణం
- సంక్షేమ పథకాలను ఆపాలనే కూటమి కుట్రను ప్రజలు గ్రహించారు
- భారీ మెజారిటీ సీట్లతో మళ్లీ సీఎం జగనే
- యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు



విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కన్నబాబు రాజు

అచ్యుతాపురం: సంక్షేమ పథకాలకు గండికొట్టేలా కుయుక్తులు పన్నిన బాబు, పవన్‌లకు ప్రజలు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని యలమంచిలి ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు(కన్నబాబు) అన్నారు. మండలంలోని కొండకర్లలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు ఇవే చివరి ఎన్నికలని పేర్కొన్నారు. గాజువాక, భీమవరంలో ఓడిపోయిన తర్వాత పవన్ కళ్యాణ్ ఆ నియోజక వర్గ ప్రజల ముఖమే చూడలేదని, ఇటువంటి వ్యక్తి గెలిస్తే మాత్రం నియోజక వర్గ ప్రజల బాగోగులు చూస్తారా..? అనే అనుమానం ఇప్పటికే పిఠాపురం ఓటర్లకు వచ్చిందని తెలిపారు. కాబట్టి పిఠాపురంలో పవన్ ఓడిపోవడం ఖాయమన్నారు.

త్వరలోనే ప్రజామోద మేనిఫెస్టో

సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ బంపర్ మెజారిటీ సీట్లతో రెండోసారి సీఎంగా ఎన్నిక కావడం ఖాయమని ఎమ్మెల్యే అన్నారు. త్వరలోనే ప్రజామోద మేనిఫెస్టోను సీఎం జగన్ ప్రకటించనున్నారని తెలిపారు. ఇప్పటికే సంక్షేమ పథకాల అమలులో ప్రజల మద్దతును పొందిన జగన్‌కు ఇంకా మంచి పేరు రాకూడదని వాలంటీర్ల చేతులు కట్టేసేలా కుట్ర చేసిన చంద్రబాబు, పవన్‌ల నీచబుద్ధి ప్రజలకు తెలిసిపోయిందని తెలిపారు. వాలంటీర్లను దుర్భాషలాడిన పవన్, వాలంటీర్లను టెర్రరిస్టులుగా అవమానించిన టీడీపీ నేతలకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇంటింటికి ఫించన్ అందజేసే వలంటీర్లపై ఫిర్యాదు చేసిన కొందరి స్వార్థం వల్ల ఇప్పుడు ఫించన్ల కోసం మళ్లీ రోజుల తరబడి తిరగాల్సిన దుస్థితికి బాబు, పవన్‌లు తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం జగన్ చేపడుతున్న బస్సు యాత్రకు విశేష స్పందన లభిస్తోందన్నారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే టీడీపీ, జనసేన అధినేతలు అమిత్ షా కాళ్లు పట్టుకొని కూటమిగా ఏర్పడ్డారని తెలిపారు. 2019లో ఒంటరిగానే ఘనవిజయం సాధించిన జగన్ మళ్లీ ప్రజామోదంతోనే విజయం సాధిస్తారని తెలిపారు. సీట్ల సర్దుబాటులో వీధికెక్కిన కూటమి నేతల తీరు చూసి ప్రజలు విస్తుపోతున్నారని విమర్శించారు.

చిత్తశుద్ధితో నియోజకవర్గ అభివృద్ధి

సంవత్సరపు పాటు ప్రజల్లో ఉంటూ యలమంచిలి నియోజక వర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేశానని ఆయన తెలిపారు. యలమంచిలిలో ఫ్లై ఓవర్ పూర్తి,అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డు పనులు, చెరువుల అభివృద్ధి, కంపెనీల స్థాపన, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన వంటి అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. డిప్యూటీ సీఎంగా పనిచేసిన బూడి ముత్యాలనాయుడు ఎంపీగా పోటీ చేయడం మంచి పరిణామం అని, ఎంపీగా బూడి గెలుపు చాలా అవసరమని తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవాల్సిన అవసరం ప్రజలకు ఉందన్నారు. పవన్ కళ్యాణ్ సేన వల్ల ఎన్నికల లోపు చాలా గొడవలు జరిగే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మ, పిన్నమరాజు వాసు, కోన బుజ్జి, దేశంశెట్టి శంకర్‌రావు, సోమలింగపాలెం శివ, ఇరువాడ సతీష్ పాల్గొన్నారు.

23 గ్రామాల్లో ఉపాధి పనులు



ఉపాధిహామీ పనులకు వెళ్తున్న కూలీలు

రాంబిల్లి : మండలంలో 23 గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్నాయి. గ్రామా ల్లో వ్యవసాయ పనులు చివరి దశకు చేరడంతో ఉపాధి పనులకు వెళ్లేందుకు కూలీలు ఆసక్తిని చూపిస్తున్నారు. 23 గ్రామాల్లో 2700 మంది కూలీలు పనులకు హాజరవుతున్నారు. గ్రామాల్లో దిమిలి, మామిడివాడ, కట్టుబోలు, మురకాడ, పెదకలవలాపల్లి, పంచదార్ల తదితర గ్రామాల్లో ఉపాధి పనులు జరుగుతున్నాయి. ఎంపీడీవో వెంకటాచలం, ఏపీవో శ్రీనివాస్ ఉపాధి పనులను పరిశీలిస్తున్నారు. వరి నూర్పులు, అపరాలు నూర్పులు పనులు దాదాపు పూర్తవుతున్నాయని, వచ్చే వారం నుంచి కూలీలు ఎక్కువగా ఉపాధి పనులకు వస్తారని ఏపీవో తెలిపారు.



మునగపాకలో ఉపాధిహామీ పథకం పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో మన్మథరావు

ఉపాధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మునగపాక : ఉపాధి హామీ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఎం.మన్మథరావు కోరారు. మునగపాక మెయిన్‌రోడ్డు పరిధిలో జరుగుతున్న ఉపాధిహామీ పథకం పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలస కూలీలను నివారించేందుకు ఈ పథకం దోహదపడుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ జాబ్‌కార్డు అందజేస్తామన్నారు. చేసిన పనికి సకాలంలో వేతనం అందుతుందన్నారు. అలాగే ఈ పథకం ద్వారా గ్రామాల్లో అభివృద్ధికి అవకాశం ఉంటుందన్నారు. ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్ దొడ్డి గోవింద ఉన్నారు.

వృద్ధుల ఉసురు చంద్రబాబుకు తగులుతుంది



విలేకర్లతో మాట్లాడుతున్న నాయకులు

నక్కపల్లి : అవ్వాతాతల ఉసురు చంద్రబాబుకు తగులుతుందని కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షులు మణిరాజు, పాపారావు తదితరులు అన్నారు. మంగళవారం నక్కపల్లిలో విలేకర్లతో మాట్లాడారు. అవ్వాతాతల ఇంటికి వలంటీర్లు వెళ్లి పింఛన్లు ఇవ్వకుండా చంద్రబాబు అడ్డుకోవడం దుర్మార్గపు చర్య అన్నారు. మండుటెండలో పంచాయతీల చుట్టు తిరిగి పింఛను తెచ్చుకోడానికి వృద్ధులు చాలా ఇబ్బంది పడతారన్నారు. వలంటీర్ వ్యవస్థను రాజకీయం చేయడం చంద్రబాబునాయుడికి తగదన్నారు. దీనికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ ఈశ్వరరావు, సర్పంచ్‌లు సాదిరెడ్డి శ్రీను, తళ్ల భార్గవ్, సురేష్‌వర్మ, ఎంపీటీసీ గొర్ల గోవిందు, తిరుపతిరావు పాల్గొన్నారు.

క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి



అర్థమూరి విజయ్‌కుమార్‌ను అభినందిస్తున్న క్రిస్టియన్ పాస్టర్ ఫెలోషిప్ సంఘం సభ్యులు

యలమంచిలి : క్రిస్టియన్ మైనారిటీ వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మండల వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు అర్థమూరి విజయ్‌కుమార్ అన్నారు. ఇటీవల వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల కమిటీల్లో భాగంగా యలమంచిలి మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా నియమితులైన విజయ్‌కుమార్‌ను యలమంచిలి మండలం పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు సోమవారం యలమంచిలి మున్సిపాలిటీ పెదపల్లి చర్చిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తరఫున అభివృద్ధి పథకాలు అందించడానికి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. అనకాపల్లి యూపీఎఫ్ అధ్యక్షులు వినోద అబ్రహం, వైఎంపీఎఫ్ అధ్యక్షులు బిషప్, డాక్టర్, కె.బి.కె.పీటర్, సెక్రటరీ జాషువారాయ్, కృపారావు, జీవశేఖర్, చార్లెస్ పిన్ని, బి.జేమ్స్ పాల్గొన్నారు.

కూటమి పార్టీల కుట్రలను భగ్నం చేయాలి

- ఐదేళ్ల జగనన్న పాలనలో సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రచారం హోరెత్తించాలి
- పార్టీశ్రేణులతో ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

ఎస్.రాయవరం: గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేస్తూ ప్రచారంలో హోరెత్తించాలని పాయకరావుపేట సమన్వయకర్త, ఎమ్మెల్యే అభ్యర్థి, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. అడ్డురోడ్డు క్యాంపు కార్యాలయం వద్ద పాయకరావుపేట నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతి ఒక్కరూ ప్రచారానికి సమయం కేటాయించాలన్నారు. తాను కూడా గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నాన్నారు. ఉన్న 40 రోజుల్లో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేస్తే పార్టీకి విజయం చేకూరడం ఖాయమని, ప్రభుత్వం వచ్చాక ప్రతి ఒక్కరికీ మేలు చేసే పనులు చేపట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. ప్రతి పక్షాలైన కూటమి పార్టీ కుట్రలను భగ్నం చేస్తూ ముందుకు సాగాలన్నారు. కార్పొరేట్ వ్యక్తులను ఎన్నికల్లో నిలిపి హంగామా చేయాలని చూస్తున్నారని, వాటిని తిప్పికొట్టేలా కార్యకర్తలు ఉండాలన్నారు. అయిదేళ్ల పాలనలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూపి ఓటు అడగాలని, లబ్ధిదారులకు అందించిన ప్రభుత్వ పథకాలు మరోమారు ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మాజీ ఎంఎల్‌సీ, ఎంఈఎంఎస్ చైర్మన్ డీవీ సూర్యనారాయణరాజు, జిల్లా పార్టీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్, పాయకరావుపేట మండల పార్టీ అధ్యక్షుడు చిక్కాల రామారావు, ఎస్.రాయవరం, నక్కపల్లి, కోటవురట్ల మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు, శీరం నరసింహమూర్తి, కిల్లాడి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీలు బొలిశెట్టి శారదాకుమారి, బొల్లం బాబ్జి, జెడ్పీటీసీలు కాకర దేవి, లంక సూరిబాబు, గోసల కాసులమ్మ, నక్కపల్లి జేసీఎస్ కన్వీనర్ సూరకాసుల గోవిందు, జిల్లా పబ్లిక్‌వింగ్ అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, ఎస్.రాయవరం వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పన్న, జిల్లా మత్స్యకార సంఘ చైర్మన్ మాతా గురునాథరావు, బీసీ సెల్ నాయకులు పైల రమేష్, పీఏసీఎస్ చైర్‌పర్సన్‌లు చేకూరి శ్రీరామచంద్రరాజు, దోసపాత్రుని హనుమంత్‌రావు, తాతబాబు, సర్పంచ్ కర్రి సత్యనారాయణ, దూళి శ్రీనుబాబు, కోశెట్టి వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీపతిరాజు, అద్దేపల్లి నూకునాయుడు, నల్లపురాజు వెంకటరాజు, గుర్రం నానాజీ, పోచిన నరేష్, చింతలపాటి మణిరాజు, వెలగా శ్రీను, గరగా శ్రీను , కోరెడ్డి సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రచారాలకు అనుమతి తప్పనిసరి

- రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్వో కె.మనోరమ



రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న ఆర్వో మనోరమ

యలమంచిలి రూరల్ : రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు ర్యాలీలు, ఇంటింటి ప్రచారాలు చేయాలంటే తప్పనిసరిగా 48 గంటల ముందే దరఖాస్తు చేసుకుని, అనుమతి పొందాలని నియోజకవర్గ రిటరి్నంగ్ అధికారి కె. మనోరమ స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆమె పలు సూచనలు చేశారు. సభలు, సమావేశాలు, లౌడ్‌స్పీకర్ల వినియోగం, బోర్డులు, బ్యానర్లు, తాత్కాలిక పార్టీ కార్యాలయాల ప్రారంభం తదితర అంశాలకు సంబంధించి ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకుని అనుమతులు పొందే విధానాన్ని వారికి వివరించారు. నామినేషన్లు దాఖలు చేసే విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏఆర్వో అప్పలరాజు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.